# ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం

## మార్జిన్ మనీ (మిడిల్ ఎండెడ్ సబ్సిడి)

| పి.యం.ఇ.జి.పి. లో వివిధ లబ్ధిదారులు | లబ్ధిదారుని పెటుబడి (ప్రాజెక్టు వ్యయంలో) | సబ్సిడీ శాతం (ప్రాజెక్టు వ్యయంలో) | |
|---|---|---|---|
| ప్రాంతము (ప్రాజెక్టు/యూనిట్) | | పట్టణ | గ్రామీణ |
| సాధారణ విభాగం | 10% | 15% | 25% |
| మహిళలు/ఎస్.సి/ఎస్.టి/ వెనుకబడిన తరగతులు / మైనారిటీ వర్గాలు/వికలాంగులు మరియు మాజీ సైనికులకు చెందిన లబ్ధిదారులు | 5% | 25% | 35% |

గమనిక :

1. ఉత్పత్తి పరిశ్రమ ప్రాజెక్టులకు గరిష్ట పరిమితి వ్యక్తులకు/సంస్థలకు రూ॥25 లక్షలు.
2. ఉత్పత్తేతర పరిశ్రమ అనగా సర్వీస్ ప్రాజెక్టులను గరిష్ట పరిమితి వ్యక్తులకు/సంస్థలకు రూ॥10 లక్షలు
3. ప్రాజెక్టు వ్యయం = లబ్ధిదారుని పెట్టుబడి + సబ్సిడి శాతము (మిడిల్ ఎండెడ్ సబ్సిడి) + బ్యాంక్ లోను.

**అర్హత గల రుణ గ్రహీతలు**

1. 18 సంవత్సరములు నిండిన యువతీ యువకులు.

2. పి.యం.ఇ.జి.పి.లో ప్రాజెక్టులు స్థాపించుటకు ఎటువంటి ఆదాయ పరిమితి లేదు.

3. ప్రాజెక్టు వ్యయం రూ॥10 లక్షలకు మించిన ఉత్పత్తి పరిశ్రమలకు మరియు రూ॥5 లక్షలకు మించిన ఉత్పత్తేతర అనగా సేవా పరిశ్రమలకు అభ్యర్థుల కనీస విద్యార్హత 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను. రూ॥10 లక్షలలోపు ఉత్పత్తి పరిశ్రమలకు మరియు రూ.5లక్షలలోపు సేవా పరిశ్రమలకు ఎటువంటి విద్యార్హతలు అవసరం లేదు.

4. పి.యం.ఇ.జి.పి. పథకంలో కేవలం నూనతంగా నెలకొల్పబడే ప్రాజెక్టులకు మాత్రమే అర్హత కలదు.

5. స్వయం సహాయక బృందాలు (దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్.హెచ్.జి.లు వేరే ఇతర పథకముల ద్వారా లబ్దిపొందని వారికి) కూడా అర్హులు.

6. 1860 యాక్ట్ క్రింద రిజిష్టర్ అయిన సొసైటీలు, సహకార సంఘాలు.

7. స్వచ్ఛంద సంస్థలు

8. ముందే స్థాపించబడిన యూనిట్లు (పి.యం.ఆర్.వై, ఆర్.ఇ.జి.సి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో లబ్ది పొందిన యూనిట్లకు ఈ పథకం ద్వారా లబ్దపొందడానికి అర్హత ఉండదు).

**నెగిటివ్ పరిశ్రమల జాబితా :**

నెగిటివ్ పరిశ్రమల (పి.యం.ఇ.జి.పి. ద్వార మార్జిన్ మనీ సౌకర్యం పొందడానికి అర్హతలేని) జాబితా.

ఎ). మాంసం (ప్రాసెసింగ్, క్యానింగ్ మరియు లేదా సరఫరా) మరియు మత్తు కలిగించు పదార్థములు బీడి, పాన్, సిగరేట్ ఉత్పత్తి/తయారీ/పంపిణీ, మద్యం సరఫరా చేసే హోటల్ లేదా దాబా, సారాయి అమ్మకం, పొగాకు ఉత్పత్తి లేదా ముడి సరుకుగా ఉత్పత్తి చేయు యూనిట్లు.

బి). పంటలు/చెట్ల పెంపకం, పశుపోషణ, చేపలు, రొయ్యల పరిశ్రమలు, పందుల పెంపకం, కోళ్ళ ఫారాలు మొదలైనవి. ఖాదీ, పాలీ వస్త్రాల, హార్వెసర్ మిషన్, పరిశ్రమలతో సహా.

సి). 20 మైక్రాన్‌ల కన్న తక్కువ మందం ఉన్న పాలితిన్ కవర్ల తయారీ రీసైకిల్డ్ ప్లాస్టిక్ కంటైనర్లు మరియు పర్యావరణానికి హాని కలిగించే కాలుష్యాలను విడుదల చేసే అన్ని రకాల పరిశ్రమలు.

డి). ఖాదీ, పాలీ వస్త్రాల, పాస్మీనా ఫూల్, మరియు ఇతర పరిశ్రమలు ఏవైతే ఖాదీ కమీషన్ ద్వారా రిబేటు పొందుతున్న యూనిట్లు.

ఇ). రూరల్ ట్రాన్స్‌పోర్టేషన్ (అండమాన్ నికోబార్ దీవులలో ఆటోరిక్ష, జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టు బోటు, హౌజ్‌బోటు మరియు శికారాలను మినహాయించి)

నెగటివ్ పరిశ్రమల జాబితాలో లేని ఎటువంటి ప్రాజెక్టులైనా స్థాపించవచ్చును. ఈ ప్రాజెక్టులు పైన పేర్కొన్న నియమ నిబంధనలను పాటించవలసి వుంటుంది.